నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని..

తహసీల్దార్‌కి వినతి



బాలానగర్ : ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబ్‌నగర్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఆధ్వర్యంలో అంగన్వాడీలతో కలిసి బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచినప్పటికీ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమని అన్నారు. అంగన్వాడీల సమస్యలు అనేకంగా ఉన్నాయని, నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారి సమస్యలు యధావిధి గానే ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మీరిచ్చిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అందజేస్తానని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న ముత్తినేని వీరయ్యను వికలాంగుల సంక్షేమ భవన్ లో బుధవారం జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులు తెలుగు వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఎం. వీరేశ్ కుమార్, హన్వాడ మండలం వికలాంగుల సంఘం నాయకులు , కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం సోషల్ మహబూబ్‌నగర్ మీడియా ఇన్చార్జ్, శ్రీనివాస్ , పాండు నాయక్ , బుడనప్ప, కొండా శ్రీనివాస్ గొండ్యాల్ హనుమంతు , హర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తే ఉద్యమిస్తాం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ. కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తే ఉద్యమిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ. కురుమూర్తి పేర్కొన్నారు. బుధవారం దేశ వ్యాప్తంగా కార్మికుల కోరికల దినంలో భాగంగా భూత్పూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, కార్మికుల లందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, ఐకేపీ వీవోఏ, వైద్య ఆరోగ్య రంగాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కార్మికులుగా గుర్తించాలని కోరారు. జీవో నెంబర్ 5 సవరించి మల్టీపర్పస్ వర్కస్ విధానం రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక జిల్లా నాయకులు ఎస్ .వెంకటేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యూవల్ చేయాలని, కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలని, సమగ్ర చట్టం చేయాలని, కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి జీ. నారాయణ వెంకటేష్ రాఘవేందర్ మైసమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా..

రోజు కూలి రూ. 800లు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ. జగన్



నవ తెలంగాణ - జడ్చర్ల

గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.800లు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ. జగన్ డిమాండ్ చేశారు. జడ్చర్ల మండలంలోని మల్లె బోయిన్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కూలీల సదస్సుకు ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుంచి వ్యవసాయ కూలీలు రూ.300ల కూలికే పరిమితమై పని చేస్తున్న పరిస్థితులు ఉన్నాయని, వరి నాట్లు గుత్త విషయంలో ఎకరానికి రూ.3000 వేల నుంచి 4వేల వరకు వ్యవసాయ కూలీలు కూలి మాట్లాడుకుని వరి నాట్లు వేస్తున్న పరిస్థితి అలా చూస్తే ఒక్కరికీ రూ.300 నుంచి 400 రూపాయలు ఇస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ అధికారులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాల సవరణ చేసే దిశలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వ్యవసాయ కూలీలు. చిన్న సన్న కారు రైతుల జీవన పరిస్థితుల పై దృష్టి సారించి వారి కూలిరేటు పెంచే విషయంలో అధికారులు తగు ప్రయత్నం చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో వ్యవసాయ కూలీలు. చిన్న సన్న కారు రైతులు. ఉపాధి కూలీలు. పేదలతో సమావేశం నిర్వహించి కూలి సంఘం. గ్రామ కమిటీని 30 మందితో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోలమోని వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు ఈర్లపల్లి యాదయ్య, సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి నరసింహ, పోశయ్యతో పాటు గ్రామంలోని వ్యవసాయ కూలీలు, చిన్నసన్న కారు రైతులు, ఉపాధి కూలీలు , వెంకటేష్, విజయలక్ష్మి, మణెమ్మ ,దుర్గమ్మ, చరణ్, జయమ్మ, వెంకటమ్మ ,బా, నరసింహ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి రూ.45 కోట్లు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలలో మైనారిటీలకు ఇచ్చిన హామీ మేరకు.. రూ. 45 కోట్ల అభివృద్ధి పనుల కోసం అనుమతులు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమానికి వరాలు గుప్పించారని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఈ పట్టణంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పట్టణ మైనార్టీలకు ఎంతో మేలు చేశారని తెలిపారు. మైనార్టీల షాదీ ఖానా కోసం ఎకరం భూమిలో రూ. 25 కోట్లు నిర్మాణానికి మంజూరు, ఉర్దూ ఘర్ నిర్మాణానికి రూ.15 కోట్లు, మౌలాలీ గుట్ట దగ్గర ఐదు ఎకరాలలో మైనారిటీల స్మశాన వాటికకు ఐదు కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి మైనార్టీలంతా రుణపడి ఉంటారన్నారు. వివిధ పనులకు మొత్తం రూ. 45 కోట్లకు పాలన అనుమతులు ముఖ్యమంత్రి వెంటనే మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోని ఈ అనుమతులు రావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని స్వయంగా సీఎం చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో కౌన్సిలర్ అజ్మత్ అలీ, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు ఫయాజ్, మున్నీర్ కాజాపాషా ఉమర్‌మోసిన్ పాల్గొన్నారు.

ఆహారపంటలు 'విషమయం'

- నిషేదించిన గడ్డి మందు .. గ్లైసోపేట్ విచ్చలవిడిగా వాడకం
- పత్తి,టమాట,వంకాయ,వరిపంటలు విషమయం
- అశాస్త్రీయ విధానాలతో ప్రాణాలకు ముప్పు
- పట్టించుకోనిఅధికారులు.. క్యాన్సర్‌బారినప్రజలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గ్లైసోపేట్ పురుగుల మందు పిచికారితో భూమి లోపల, బయట వాతావరణం కాలుష్యంగా మారుతోంది. పత్తితో పాటు వరి, వంకాయ, టమాట వంటి తోటల మధ్య అంతర పంటలో ఉన్న కలుపు నివారణ కోసం ఈ మందును అధికంగా వినియోగిస్తున్నారు. ఈ మందు ఆహారపంటలకు సోకిన తెగుళ్ల నివారణకు సైతం వినియోగిస్తున్నారు. ఈ మందు అత్యంత ప్రమాదకరమని ప్రభుత్వం నిషేధించింది. అయితే జూలై నుంచి సెప్టెంబరులో మాత్రమే ఈ మందును అమ్మడాన్ని నిషేధించారు. రైతులు ఈ మందును మిగితా నెలల్లో కొనుగోలు చేసి పంట చేలపై విచ్చలవిడిగా పిచికారి చేస్తూ... క్యాన్సర్ వంటి అతి బయంకరమైన రోగాలకు కారణమౌతున్నారని వ్యవసాయ అధికారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధ్యమైనంత వరకు ఈ మందు పిచికారి చేయకుండా ప్రత్యమ్నాయ చర్యలపై దృష్టి సారించాలని వారు సూచిస్తున్నారు. పంట పొలాల్లో గడ్డి నివారణ సమస్య రైతులకు భారంగా మారింది. గతంలో కుటుంబం మొత్తం పంట పొలాల్లో ఉండిసాగు చేసేవారు. ఉద్యోగస్తులు, మహిళలు వ్యవసాయ పనుల్లో సహకిరంచేవారు. 1990 తర్వాత గిట్టుబాటు కాని వ్యవసాయంపై ఆధార పడేవారి సంఖ్య తగ్గింది. కూలీల అవసరం పెరిగింది. అయితే కూలీలు సైతం వలసబాట పట్టడంతో సాగు ప్రశ్నార్థకంగా మారింది. పొలం పనులలో ఎద్దుల అవసరం లేకుండా యాంత్రీకరణ వచ్చింది. వ్యవసాయ పొలంలో గట్లు, మరికట వరాలలో పెరిగిన గడ్డి అలమును గతంలో కోసి ఎద్దులకు మేతగా వేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేవు. వరాల మీద, పంట పొలాల మధ్యలో ఉన్న కలుపు ‹వారణక‹ గ్లైపోపేట్ మందు పిచికారి చేయడం వల్ల 10 మంది కూలీల పని 12 వందలు పెట్టి ఖరీదు చేసిన గ్లైసోపేట్ పనిచేస్తుంది. ఎకరం కలుపు తీయడానికి కూలీలకు రూ.5వేలు ఖర్చు అవుతోంది. అదే గ్లైసోపేట్ మందు లీటరుకు రూ.1200లకు మించి ఉండదు. దీంతో రైతుకు రూ.3800లు ఎకరానికి మిగులుతాయి. అంతర పంటలో కలుపు నివారణ కోసం ట్రాక్టర్ ఉపయోగించిన పెరిగిన డిజిల్ ధరల వల్ల అదీ రైతుకు పెట్టుబడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. కొంత మంది రైతులు ఈ మందును విత్తనం వేయకముందే చల్లుతారు. మరికొందరు విత్తనం పెట్టిన మూడు రోజులకు పిచికారి చేయడం వల్ల కలుపు వచ్చే అవకాశాల్లేవు. మరికొందరు రైతులు పంట వేసిన 25 రోజుల నుంచి 45 రోజుల మధ్య పిచికారి చేస్తారు. ఈ పిచికారిని భూమిపై తేమ ఉంటేనే చల్లాల్సి ఉంటుంది. అయితే రైతులు మెలుకువలేవి పాటించకుండా పిచికారి చేయడంతో పంటలతో పాటు వాతావరణం కాలుష్యంగా మారుతోంది. ఈ మందు పిచికారి చేయడంతో భూమి లోపొరలకు విషం చేరి నీరు కలుషితమౌతోంది. ముఖ్యంగా భూమి పొరలో విషం చేరడంతో పంటలకు ,మనుషులకు మేలు చేసే బ్యాక్టీరియాతో పాటు సిలింద్రియాన్ని చంపుతోంది. దీంతో విత్తనం వేసిన మొలక ఆరోగ్యంగా పెరగదు. వానపాములు చనిపోయి నేల నిస్సారంగా మారుతోంది. స్ప్రే చేసే సమ యం లోనూ... తుంపర ఊపిరి తిత్తుల్లో చేరి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. చెట్టుమీద చల్లినా పూర్తిగా వినియోగం కాకుండా కొంత మిగిలితే అది టమాట, వం కాయ, వరి వంటి పంటలు కాలుష్యంగా మారుతోంది. ఇలాంటి పదార్థాలు తిన్న తల్లి పాలు సైతం విషంగా మారుతోంది. ముఖ్యంగా పత్తిలో బీటి 3 హెచ్‌టి కాటన్ విత్తనంలోనే ఈ ముందు ఉంటుంది. ఈ విత్తనం వేస్తే... తన చుట్టూ కలుపు మొక్కలు పెరగకుండా చేస్తుంది. అయితే దీని నుంచి అనేక నష్టాలు ఉంటాయని తెలుస్తోంది. ఇట్లాంటి విత్తనాలు ఉమ్మడి జిల్లాలో అధికారులకు తెలియ కుండానే సాగు చేస్తున్నారు. తాడూరు, మిడ్జిల్ తదితర ప్రాంతాలలో గ్లైపోసెట్ మందును అధికంగా పిచికారి చేస్తున్నారు. ఇక మామిడి, చెరుకు పంటల్లో సైతం ఈ మందు వాడటం వల్ల పంట దిగుబడి తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు సైతం పేర్కొంటున్నారు.

నిషేధించిన మందులను పిచికారి చేయరాదు..

నిషేధించిన గ్లైపోసెట్ మందులు వాడటం వల్ల భూములు నిస్తారమై పోతు న్నాయి. ముఖ్యంగా వాతావరణం, భూమిలో నీళ్ల సైతం విష పూరితంగా మారుతున్నాయి. అందుకే విషపూరితంగా ఉండే మందులు వాడితే క్యాన్సర్ వచ్చే అవకా శాలున్నాయి. గతంలో ఒక పత్తికే ఈ మందులు కలుపు నివారణకు వాడేవారు. ఇప్పుడు వరి, వంకాయ, మిర్చి, బెండ వంటి పంటల అంతర కలుపు నివారణకు పిచికారి చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. రైతులు ఆదిశగా ఆలోచన చేయరాదు.

- చంద్రశేఖర్‌రావు, డీఎఓ , నాగర్‌కర్నూల్ జిల్లా.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని సీఐటీయూ మహబూబ్‌గర్ టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ టౌన్ హాల్ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కన్వీనర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక ఆగమేఘాల మీద ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రకటించిందని తెలిపారు. బొగ్గు బ్లాక్లను వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యజమాన్యాల కు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే బీజేపీ ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ వ్యక్తులకు లాభాలను ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగిందన్నారు. నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్ , పోస్ట్ ఆఫీస్ తదితర సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకుందన్నారు. తక్షణమే ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు . రాష్ట్ర రాజధాని కేంద్రంలో ఆగ మేఘాల మీద ఈ రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఆ వేలం వేయడం చాలా సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ రాష్ట్రంకు సంబంధించిన కేంద్ర మంత్రి వ్యవహరించి అలాంటి నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణికి నేరుగా బొగ్గు గనులను కేటాయించాలన్నారు. కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. ఇలాంటి ప్రక్రియ లేకుండానే బడా పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తున్న బీజేపీని కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని సోయి లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆలోపు ఆంధ్రప్రదేశ్లో చేస్తున్నట్టుగా వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. హమాలీ కార్మికులకు సమ గ్రమైన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు ని ఈ బీజేపీ ప్రభుత్వం దాని ఎత్తివేయాలని ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తున్న.. ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలపై ఊసే లేదని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులందరినీ ఏకం చేసి పోరాటాలకు సిద్ధమ వుతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు బజార్ హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి గోనెల రాజు , జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, శివ ,శంకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ,యాదమ్మ, వెంకటమ్మ, శశికళ పాల్గొన్నారు.



వేతనాలు పెంచాలి ..

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య

నవ తెలంగాణ - జడ్చర్ల

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఆకుల వెంకటేష్ ,భాగికృష్ణయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వ ర్యంలో జడ్చర్ల స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రలోని బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, 73 షెడ్యూల్ పరిశ్రమలు జీవోలను సవరించి సుప్రీంకోర్టు ప్రకారం పెరు గుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా ,మున్సిపల్ ,మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ అంగన్వాడీ స్కూల్ స్వీపర్స్ , మిషన్ భగీరథ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. మీసేవ కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పభుత్వ రంగ సంస్థల్ని ప్రై వేటు వ్యక్తులకు దారా దత్తం చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రష్యా బేగం, ఎండీ మున్నా , సరోజ , రాజ్యలక్ష్మి , అంజమ్మ , కృష్ణ , చిట్యాల శ్రీనివాస్ , విజయ్ , విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాబార్‌లో మైన్ డైమండ్ షో ప్రారంభం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని మల్లా బార్ గోల్డ్ - డైమండ్ షోరూంలు మైన్ డైమండ్ షో ప్రారంభించినట్లు షోరూం హెడ్ అఖిల్ నజీమ్ తెలిపారు. బుధవారం ఆర్ వీ ఆర్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ చేతన రెడ్డి మోడల్స్ తో కలసి ఈ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అతిపెద్ద ఈ షో రూమ్ లో అన్ని వర్గాల వారికి అన్ని తరగతుల వారికి నచ్చిన మెచ్చిన ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా ప్రజలు స్థానిక ప్రజలు ఈ వారం రోజులపాటు జరిగే మేళాను ఉపయోగించుకొని ఆభరణాలు మీ సొంతం చేసుకోవాలని సూచించారు. స్టోర్ హెడ్ అఖిల్ మాట్లాడుతూ జూలై 10వ తేదీ నుంచి 15 తేదీ వరకు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఈ షోలో పెళ్లిళ్లకు ఉపయోగపడే ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. బంగారు అండ్ డైమండ్ వ్యాపా రంలో అగ్రగామి సంస్థగా కొనసాగుతున్న తమ షోరూంలో అందరికీ అనువైన ధరలతో ఆభరణాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. షోరూం 13 దేశాలలో 350 బ్రాంచీలతో ప్రజలకు మండల ఆభరణలో అందిస్తున్నట్లు వెల్లడించారు. మేళాలో బ్రాంచ్‌ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



హన్వాడలో..

ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మత్స్యరైతుల దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చేపల ప్రోటీన్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో , దేశ ఆహార భద్రతకు దోహదం చేయడంలో చేపల రైతులు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి జాతీయ చేపల రైతు దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందన్నారు. ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులను అవలంబించడంలో, చేపల ఉత్పాదకతను మెరుగుపరచడంలో , జల వనరులను సంరక్షించడంలో వారి అంకితభావం , ఆవిష్కరణను ఇది చాటి చెబుతుందన్నారు. కొన్నేళ్లుగా, శాస్త్రీయ పరిశోధన , సాంకేతిక జోక్యాలతో మత్స్య రంగం గణనీయమైన పురోగతిని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగతిపతి జి స్వాతి మాట్లాడుతూ విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి, అనుభవాలను పంచుకోవడానికి , భాగస్వాముల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా సెమినార్లు, వర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్ లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తు మత్స్య రంగానికి చెందిన నిపుణులు, వృత్తి నిపుణులు ఆక్వాకల్చర్ లో తాజా పరిణామాలు, పరిశోధన ఫలితాలు, నూతన ధోరణులపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ ఆర్. లావణ్య అధ్యాపకులైన డాక్టర్. బీ. మధుసూదన్ ,డాక్టర్. సీహెచ్. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి ,ఆసియా బేగం ,నాగలింగం ,డాక్టర్. బీ. నరేష్‌లతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హన్వాడ

ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బుద్ధారం గ్రామంలో మత్స్యకారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డెవలప్మెంట్ ఆఫీసర్ రాయుడు ప్రకాష్ రవికుమార్ హాజరయ్యారు. మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పండరయ్య ప్రధాన కార్యదర్శి నారాయణను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు చేపల వేటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. అంతేకాకుండా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాములు, ఎర్రన్న , యాదయ్య , అంజయ్య , అక్బర్, కృష్ణయ్య, గోవర్ధన్‌లతో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు పట్ల హర్షం

- ఆల్ మెవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారూఖ్ హుస్సేన్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అద్భుతమైన శాడిఖాన కంకన్వెన్షన్ హాల్, ఉర్దూ ఘర్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్య మంత్రిని ఒప్పించి పాలన పరమైన అనుమతులను విడుదల చేయడంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విజయం సాధించారని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వీటి మంజూరు, ముస్లిం లకు అనువైన స్థలం లో నిర్మాణం చేయమని కోరుతూ తమ సంఘం తీవ్ర పోరాటం చేసిందని ఇప్పటికీ అది వాస్తవ రూపం దాల్చిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ ఇషత అలి ప్రధాన కార్య దర్శి మొహ్మద్ అయ్యుబ్ జిల్లా నాయకులు ముహమ్మద్ సులేమాన్ ఖమర్ సాద్ .సిరాజ్ ఖాన్ సంగ సలదారు యూసఫ్ బిన్ నాసర్, ముస్లిం జేఏసీజిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ ఖయ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీని మూసివేయాలని ధర్నా

మహమ్మదాబాద్: దేశయిపల్లి ఉన్న ఫార్మా కంపెనీ వెంటనే మూసివేయాలని దేశయిపల్లి గ్రామస్తులు బుధవారం దేశయిపల్లి ఎక్స్ రోడ్ లొ ధర్నా నిర్వహించారు. ట్రాఫిక్ కిలోమీటర్లు జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఫార్మా కంపెనీ ద్వారా కెమికల్ సంబంధించిన నీరు రావడం ద్వారా పంటలు ఎండిపోతున్నాయని, కలుషితమైన నీరు ద్వారా పంటలు ఎండి పోయి చుట్టు ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. కెమికల్ ద్వారా దుర్వాసనతొ ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గతంలో టీఎస్ఐ చైర్మన్, కలెక్టర్‌కి వినతి పత్రాలు అందించనట్లు తెలిపారు. మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తొ పాటు సిబ్బంది వచ్చి గ్రామస్తులకు సర్ది చెప్పి ధర్నాను విరమింపజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, అధికారులు గాని స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని దేశయిశల్లి కోరుతున్నారు. మాజీ సర్పంచ్ రఘు యాదవ్, అక్రమ్,అంజిలయ్య, కృష్ణయ్య, లాలయ్య, వెంకటయ్య, మైభయ్యా, శ్రీనివాసులు, మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

ముత్తినేని వీరయ్యకు సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముత్తినేని వీరయ్యను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్‌లో వనపర్తి జిల్లా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యవంశం భానుకుమార్ ఆధ్వర్యంలో ముత్తినేని వీరయ్యను అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా నాయకులు మహేష్, సత్యనారాయణ, రమేష్, మధు, ఛత్రపతి, శివాజీ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ లావాదేవీలపై ఆడిట్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో రెండు రోజులుగా ఆడిట్ కొనసాగుతోంది. బుధవారం సీనియర్ ఆడిటర్ యూసఫ్ మహమ్మద్ ఆధ్వర్యంలో 2023-24 సవత్సరానికి సంబంధించిన మున్సిపల్ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పైఅధికారుల ఆదేశాలమేరకు మున్సిపల్‌లో జరిగి లావాదేవీలపై ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భూపాల్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష, హెలీప్యాడ్ పరిశీలన



అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లాలో శుక్రవారం రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ ప్రజాభిప్రాయ కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ యం.నగేష్‌తో కలిసి ఆయన ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మల్లు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన దాదాపు 250 మంది రైతులతో రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, వ్యవసాయ ఉన్నతాధికారులు తదితరులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పోలీసు, ఇతర అధికారులతో కలిసి హెలి ప్యాడ్‌ను పరిశీలించారు. సమావేశానికి అనువైన ప్రదేశం, రైతులకు కూర్చో దానికి అవసరమైన ఏర్పాట్లు, తాగు నీరు, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సమావేశ స్థలం విషయంపై గురువారం నిర్ణయించనున్నట్లు తెలిపారు.



హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, పోలీసు అధికారులు

ఈత చెట్లను తొలగించిన వారిపై చర్య తీసుకోవాలి



చెట్లను పరిశీలిస్తున్న ఎక్సైజ్ ఎస్సై, గౌడసంఘం నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో గౌడ్లకు ఉపాధి నిస్తున్న ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కె. రాజశేఖర్ గౌడ్ ఎక్సైజ్ అధికారులను కోరా రు. బుధవారం ధ్వంసం చేసిన ఈత,తాటి చెట్లను ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రంగాపురం గ్రామ శివారులో ఉన్న దాదాపు 200లకు పైగా ఈత చెట్లను గుర్తు తెలయని వ్యక్తులు ధ్వంసం చేశారని దీనివల్ల గీతా వృత్తిపై ఆధారపడుతున్న గౌడ కులస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ బీరన, విష్ణు, చంద్రశేఖర్, షరీఫ్, నాగరాణి, గౌడ సంఘం నాయకులు వెంకటస్వామిగౌడ్, వేణు గౌడ్, రాజుగౌడ్, హనుమన్న, చిరంజీవి, చంద్రయ్య, చిన్న ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెంటకుప్పలను తొలగించాలి



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న పెంటకుప్పలను తొలగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకలు ఎస్సీ కాలనీప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పెంటకుప్పలు, ముళ్లపొదలు అల్లుకు పోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు, విషపురుగులకు ఆవా సంగా మారందన్నారు. దీంతో పాఠశాల ఆవరణలో విషపురుగులు సం చరిస్తున్నాయని, విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి పాఠశాల సమీపంలోని పెంట కుప్పలను తొలగించాలని కోరారు. లేకుంటే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

- సీఐటీయూ నాయకులు
- కార్మికులతో కలిసి కలెక్టర్ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
- డిమాండ్ డే విజయవంతం



వనపర్తి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

నవతెలంగాణ -వనపర్తి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా బుధవారం డిమాండ్ పాటించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశాలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, బుచ్చమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కే.సునీత, జిల్లా నాయకుడు డి.కురుమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిమాండ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు వ్యతిరేకంగా వచ్చిన జీవో నెంబర్ 1037 రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం ఐకెపి వివోఏలు, వైద్య రంగంలో వివిధ కేటగిరీల కార్మికులను. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మిక లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌కు కనీస వేతనాలను సవరించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హమాలీలు, రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు రెన్యువల్ చేయాలని, కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, అంగన్‌వాడీ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బి.కవిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు జి.జ్యోతి, మున్సిపల్ యూనియన్ నాయకులు గడ్డం కురుమయ్య, యాదగిరి, జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వాటర్ వర్కర్స్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు జి. బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాబర్ట్, కలెక్టరేట్ స్లిపర్స్ యూనియన్ నాయకులు సువర్ణ, కృష్ణవేణి, గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్ అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, మున్సిపల్, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు, కలెక్టరేట్ కార్యాలయ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: ఖిల్లాఘణపురం మండలంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు బస్టాండ్ నుంచి తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు మద్దిలేటి, మండల కమిటీ నాయకులు శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ, అరుణ, ఇందిర, జిల్లా నాయకులు మద్దిలేటి, సిఐటియు మండల నాయకులు లక్ష్మీనారాయణ, పుష్ప, దాసు, సావిత్రి, దేవకమ్మ, సరళ, ఈశ్వరమ్మ , లక్ష్మయ్య, కృష్ణయ్య విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో...

పెబ్బేరు: సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ఆధ్వర్యంలో కార్మికులు తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంవగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చాక సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతోందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రకటించడంతో పాటు బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదన్నారు. కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు కృత నిశ్చయంతో ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రాధా, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు దేవమ్మ ట్రాన్స్‌పోర్టర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉషన్న, మున్సిపల్ యూనియన్ నాయకులు అయూబ్, రాజు, చిన్నమ్మ, మంజుల, మన్యం, కృష్ణ, వెంకటేష్, సుజాత, సువర్ణ, కృష్ణవేణి, మండంలోని ఆశా కార్యకర్తలు. అంగన్‌వాడీ, మున్సి పల్, గ్రామపంచాయతీ, కార్మికులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనపురం: మండలంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు,ఆశాలు, కార్మికులు డిమాండ్స్‌డే సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిక్సన్ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాని కార్మికులకు పిలుపునిచ్చారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ.రెండు లక్షలు ఇవ్వాలని, ఆయాలకు రూ.లక్ష, వేతనంలో సగం పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ, జిలేఖ బేగం,సలీమా విజయలక్ష్మి, తార, గంగా, భాగ్యరాణి, యశోద ,కవిత, బుచ్చమ్మ, జ్యోతి, పుష్పావతి, సుజాత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో...

వీపనగండ్ల: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి తహసీల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వెల్ఫేర్ వర్కర్స్ మండల అధ్యక్ష రాలు సుగుణబాయి, అంగన్వాడి కార్యకర్తలు కమల ,రాధా, రాజేశ్వరి, మాధవి, సువర్ణ,మహేశ్వరి, ఎల్లమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ మండలంలో...

ఆత్మకూర్: మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదట కార్మికులు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, బుచ్చన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడంలో భాగంగా డిమాండ్ డే నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సంధ్య విజయమ్మ, రాణి, సత్యమ్మ నవనీత, వెంకటేష్, ఆశా కార్యకర్తలు. అంగన్వాడీ, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలీ, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో...

అమరచింత: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశా, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలి కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ కార్మికులకు తీవ్ర నష్టదాయకమైన చట్టాలను అమలు చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఏ.బుచ్చన్న, ఎం.ప్రభాకర్, నాగేంద్రమ్మ, శాంతమ్మ, మండల నాయకులు మంజుల, బాలేశ్వరమ్మ, సుజాత, జయరాణి, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, కాకి శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వీపన్‌గండ్లలో వినతిపత్రమిస్తున్న అంగన్‌వాడీలు



అమరచింతలో వినతిపత్రమిస్తున్న సీఐటీయూ నాయకులు



వనపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



పెబ్బేరులో ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



ఆత్మకూరులో వినితి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు



మదనాపురంలో వినితి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పెబ్బేరు

పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు బుధవారం ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్దన్‌రావు అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ జయరాములు, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులు బదిలీపై వెళ్తున్న 13 మంది ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జీహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన సి.మద్దిలేటి, వరప్రసాద్‌రావుతో పాటు మరో పదకొండు మంది స్కూల్ అసిస్టెంట్లు లక్ష్మీ ప్రసన్న, సుమిత్రమ్మ, రమణమ్మ, జ్ఞాన లక్ష్మి, పుష్ప కుమారి,బాలరాజు, శ్రీనివాస్ గౌడ్,స్వామన్న, నాగేంద్రం, అనురాధ, రామకృష్ణ లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, డి.కృష్ణయ్య, రంగారెడ్డి, అరుణ కుమారి, నరసింహగౌడ్, బీసన్న , కురుమయ్య, రవి, మనమ్మ లక్ష్మీప్రసన్న, నరసింహ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు

నేటి నుంచి కందిపప్పు సరఫరా

- సీడీపీఓ భారతి


నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని ఆమరచింత, ఆత్మకూరు మండలం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు గురు వారం నుంచి కందిపప్పు సరఫరా చేయనున్నట్లు సీడీపీఓ భారతి బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం వివిధ మీడియాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో కందిపప్పు కొరత వార్తలకు స్పందిస్తూ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడామన్నారు. బుధ వారం అమడబాకుల, కొత్త కోట మండల కేంద్రాలలో కంది పప్పు సరఫరా చేశారని గురు వారం అమరచింత, ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ కేంద్రాలకు సరఫరా చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

భూముల సర్వే త్వరగా పూర్తి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగరాజుగౌడ్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం, మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేశం నాగరాజు గౌడ్ తాసీల్దార్ రాజును కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో వివిధ భూముల సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని ఇదివరకు ఇచ్చిన ఫిర్యాదులపై బుధవారం తాసీల్దార్ ను కలిశారు. ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ పట్టణం లోని ప్రభుత్వ భూములకు సంబంధించి మార్కెట్ యార్డు, చెరువు దగ్గర శిఖం భూమి , వెంకటేశ్వర స్వామి , అయ్యప్ప స్వామి, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ భూములను సర్వే చేయించి హద్దులను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అధికారులపై ఆగ్రహం

పట్టణంలోని అక్రమ నిర్మాణాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో కోరారు. ఈ విషయంపై బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను నివేదిక కోరగా టౌన్‌ప్లానింగ్ అధికారి సకాలంలో ఇవ్వక పోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. గత కొన్ని రోజుల క్రితం కేవలం నాలుగు అంశాలపై నివేదిక అడిగినా అధికారులు ఇవ్వడం లేదన్నారు. దీనికి కమిషనర్ నాగరాజు స్పందిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారి సకాలంలో ఫోన్ స్పందించడం లేదని , ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టు కున్నారని, సకాలంలో నివేదికలు అందివ్వలేదని అందుకు ఆలస్యమైందని చెప్పడంతో వెంబడే ఫోన్ ద్వారా టౌన్ ప్లానింగ్ అధికారితో మాట్లాడి త్వంగా నివేదిక అందజేస్తానని టౌన్ ప్లానింగ్ అధికారి తెలి యజే యడంతో కాంగ్రెస్ నాయకులు శాంతించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు తులసి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజన్న ,జూరాల నరసింహ, సరోజ రాఘవేందర్, యాదయ్య ,వెంకటేష్, ఈర్లదిన్నె శ్రీనివాసులు, టాకీ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

ఆత్మకూరు: పట్టణంలో గురువారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తారని, అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారని, కావున మండల కాంగ్రె స్ పార్టీ ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని కంచి రావు పల్లె తండా బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.రెండు కోట్ల నిధులు మంజూరైనట్లు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి భారీగా నిధులు మంజూరు చేయించారని అందులో పెబ్బేరు మండలం కం చిరావుపల్లి నుంచి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు అయిన ట్లు ఆయన తెలిపారు.

నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కంచిరావు పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము, నాయకులు శ్యామ్ సుందర్ గౌడ్, బాల చందర్, సోమా గౌడ్, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, బాలునాయక్, రమేశ్ నాయక్ తదితరులు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com

సీఎంను కలిసిన కిసాన్ సెల్ అధ్యక్షులు



నవతెలంగాణ-వెల్దండ

కిసాన్ సెల్ కల్వకుర్తి తాలుకా అధ్యక్షులు మల్లెపల్లి పర్వత్ రెడ్డి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడంతో పాటు పలు సమస్యల సాధన కోసం ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి ప్రజల చిరకాల ఆకాంక్ష కల్వ కుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి కంకణ బద్ధులై నిధులను మంజూరు చేయడమే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి వైపు నడిపించే దిశగా ముఖ్యమంత్రిగా చేస్తున్న కృషికి ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలను బలోపే తం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించా లని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల విద్యాభివృద్ధిపై ప్రాథమిక పాఠశాలలో కస్తూర్బా పాఠశాలలోలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, హెచ్‌ఎంలు, జీహెచ్‌ఎంలు, ఎస్ఓ, ఎంఈఓలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని పాఠశాలలో విద్యాభివృద్ధి, మౌలిక వసతులపై సమీక్షించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగా అదనపు గదులు, టాయిలెట్లు, కొత్త బిల్డింగ్లకు సంబంధించిన సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదిస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతి ప్రధానం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో 2023-24 విద్య సంవత్స రానికి చెందిన బిజినపల్లి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన ఆయా పాఠశాలల పదో తరగతిలో అధిక జీపీఏ సాధించిన టాపర్లను రూ.20వేల స్పాన్సర్ చేసి ఒక్కొక్క విద్యార్థికి రూ.1,116 నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్ మెడలు ప్రధానం చేశారు. పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయి 1200 ర్యాంకు సాధించిన జెడ్పీహెచ్ఎస్ పాలెం విద్యార్థిని విజయలక్ష్మికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంజీవ గౌడ్, వేదవతి, సయ్యద్ మైనుద్దీన్, మురళీకృష్ణ, తిరుపతయ్య, ఫాతిమా, క్లాస్‌మెంట్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి పరమేశ్వరయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ అవార్డులు విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలిస్తాయని నంది వడ్డేమాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ గౌడ్ పేర్కొన్నారు.

కర్నూల్ రూట్‌లో బస్సులను పునరుద్ధరించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేష్



నవతెలంగాణ-అచ్చంపేట

స్థానిక ఆర్టీసీ డిపో నుంచి కర్నూలు బస్సును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. దీని ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూల్ గ్రూపులో బస్సులు పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాం డ్ చేశారు. అచ్చంపేట, నాగర్‌కర్నూల్, పరిసర గ్రామాల ప్రజలు కర్నూల్‌కు వైద్యం ఇతర పనుల మీద వెళుంటారు. బస్సు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అచ్చంపేట డిపో ప్రారంభ మైనప్పటి నుంచి ఉదయం 8గంటల కర్నూలు, పుట్టపర్తి బస్సు సౌకర్యం ఉన్నద ని గుర్తు చేశారు. ప్రజలకు అనుకూలమైన సమయంలో సేవలు అందించింది. మధ్యకాలంలో అధికారులు ఈ రెండు బస్సులు రద్దు చేశారు. అధికారుల నిర్వాహణ నిర్లక్ష్యం కారణంగా పై సర్వీసులను నష్టాల పేరుతో రద్దు చేశారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కర్నూలు, పుట్టపర్తి బస్సు సర్వీసులను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌కు వినతిపత్రం

కొల్లాపూర్ : మండలం మొలచింతపల్లిలో చెంచు కాలనీలో చెంచు ఈశ్వరమ్మ కుటుంబానికి బుధవారం ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించి చెంచు ఈశ్వరమ్మతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌తో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ మాట్లాడుతూ చెంచుల సమస్యలతో కూడిన అవినీతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో చెంచుల సమస్యలు చెంచు ఈశ్వరమ్మకు జరిగిన దాడి చేసిన బాధ్యులకు కఠినం గా శిక్షించాలని కోరారు. ఈశ్వరమ్మ కుటుంబానికి 10ఎకరాల భూమి ఇవ్వాలని, వారి పిల్లలకు చదువు రీత్యా, ఆర్థిక రీత్యా ప్రభుత్వమే భరించాలని వారి కుటుంబానికి ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఆ కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గత 50ఏండ్ల నుంచి సాగు చేసుకుం టున్న చెంచు గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, గత 2004లో 32ఇండ్లు మాత్రమే కొంతమందికి ఇచ్చిన ఆ ఇండ్లు కూడా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అలాంటివారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెంచు కాలనీలో నివాసం ఉంటున్నటువంటి చెంచులకు ఇప్పటిదాకా ఏ ఒక్కరికి రేషన్ కార్డులు లేక ఆధార్ కార్డు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారు ఒంటరి మహిళలకు పెన్షన్లు లేవని తమ ఆవేదన చెందుతున్నారు. మొలచింతపల్లికి చెందిన బండి శివుడు చెంచు గిరిజన మహిళలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తమ ఆవేదన చెందుతున్నారు. చెంచుల సమస్యలు పరిష్కారం చేయని యెడల చెంచు వాసులకు తరలించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండీ.సలీం, కేవీపీఎస్ జిల్లా సహా కార్యదర్శి హనుమంతు, మండల కార్యదర్శి రాజు, డీవైఎఫ్ఐ మండల నాయకులు కిరణ్ పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నుంచి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు పథకం లబ్ది చేకూరని వారి కోసం, ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో లబ్ధిదారుల నుంచి గృహ జ్యోతి (200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్), 500 గ్యాస్ కనెక్షన్ పథకం కోసం అవసరమైన సరైన ధృవ పత్రాలతో పాటు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న రశీదులు పరిశీలించి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరేలా అవకాశాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ కమిషనర్లతో సమావేశమై మున్సిపల్ కార్యాల య వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలిసారి మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబులు శాలువాతో సత్కరించారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర మలేరియా, ఫైలేరియా అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై కంట్రోల్ రూం ఏర్పాటు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే, సెల్ నెంబర్ 9866756825 కు ఫోన్ చేసి కంట్రోల్ రూంకు సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చున్నారు. సాధారణంగా వర్షాకాలంలో మలేరియా, చికున్ గున్యా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటు న్నామన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారం కంట్రోల్ రూంకు అందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన వైద్య బృందాలు స్పందించి చర్యలు తీసుకునేలా సన్నద్ధం చేశామన్నారు. కంట్రోల్ రూం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మిగతా అన్ని శాఖలతో సమన్వయం ఏర్పరచాలని, ముఖ్యంగా పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఫిషరీస్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, విద్యాశాఖ, డీఆర్‌డీఏ, మున్సిపల్, పబ్లిక్ రిలేషన్ లాంటి శాఖలతో కో-ఆర్డినేషన్ కలిగి జిల్లాలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగీ, చికన్ గున్యా లాంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలందరికీ విస్తృతంగా గ్రామస్థాయి నుండి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయనే విషయాలను తాను గ్రామాల పరిశీలించి ఇంటి యజమానులను అడిగి తెలుసుకుంటానని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. ప్రతి మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ నీటి నిల్వలను తొలగించి పైపులైను లీకేజీలకు మరమ్మతులు చేయించి శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వసతిగృహాలు, గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వారానికి రెండుసార్లు సందర్శించి విద్యార్థులందరినీ ఆరోగ్య పరీక్షలు చేసి చికిత్సలు అందించాలన్నారు. చిన్నారులు డయేరియాకు గురికాకుండా ఆరు శాఖలతో సమన్వయ పరచుకుని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్స్‌ను ఏర్పాటు చేయాలని, రాపిడ్‌రెస్పాన్స్ టీమ్స్‌ను, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకొని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా సీజనల్ వ్యాధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలన్నారు. పీపీటీ స్ట్రాటజీ రక్షించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, చికిత్స చేయడం వంటివి పాటించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డీఐఓ డీఆర్‌డీఓ, డీడబ్ల్యూఓ విద్యాశాఖ అధికారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య

నవతెలంగాణ-కందనూలు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఆల్ ఇండియా డిమాండ్స్ డేలో భాగంగా కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం పట్ల సానుకూల వైఖరి అవలంబించా లని లేదంటే భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ, యాదమ్మ, వెంకటమ్మ, సువర్తల కృష్ణవేణి, బాలమ్మ, నాగమ్మ, అరుణ,



వరలక్ష్మి, వసుంధర, కృష్ణవేణి, భారతీయ అరుణ, సౌభాగ్యమ్మ పాల్గొన్నారు.



కల్వకుర్తి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు మాట్లాడారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, డివిజన్ నాయకులు రామస్వామి, జయమ్మ, అరుణమ్మ, అంజయ్య, యాదయ్య, రాజు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అసంఘటి రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నీరజ బుధవారం కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం దగ్గర డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ



ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్డీఓ నాగరాజుకి అందజేశారు. అంతకుముందు కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, సహాయ కార్యదర్శి శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు నిర్మల, సుగుణమ్మ, లక్ష్మి, శివలీల, రాణి, గౌరమ్మ, కల్పనా, మహేశ్వరి, చెన్నమ్మ, లక్ష్మి, ఆవాజ్ సంఘం నాయకులు, కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : డిమాండ్స్ డే సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పట్టణాల్లోని ఆర్డీఓ కార్యాలయం ముందు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. సందర్భంగా సీఐటీయూ నాయకులు నాగరాజు మాట్లాడారు. అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నవోదయ ప్రధాన ద్వారం ప్రారంభం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ ప్రధాన ద్వారం సెక్యూరిటీ రూములను బుధవారం ప్రారంభించారు. నవోదయ మొదటి బ్యాచ్ 1994-1999 సంబంధించిన పూర్వ విద్యార్థులు 8 లక్షల వ్యయంతో ప్రధాన ద్వారం నిర్మించారు. వై.మురళీకృష్ణ సౌజన్యంతో మొదటి బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ముఖ ద్వారాని పూర్వ విద్యార్థులు ప్రిన్సిపాల్ ఈ.భాస్కర్ కుమార్, సందడి ప్రతాపరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు, సందడి నరేందర్ రెడ్డి, భాస్కరాచారి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు నేతృత్వంలో ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల సమక్షంలో ద్వారం ప్రవేశం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు రంజిత్, డాక్టర్ రాధిక, డాక్టర్ జ్యోతి, గోవర్ధన్, శ్రీహరి, సంతోష్ వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు, గ్రామ మాజీ సర్పంచి అమృత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, విదేశాలలో స్థిరపడ్డ విజయశాంతి, ప్రవీణ్ కుమార్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వై.మురళీకృష్ణ, శ్రీనివాస్ కుమార్‌లను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు నవోదయ పరిసర ప్రాంతాలను కలియతిరుగుతూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.

డీఎస్సీ వాయిదా వేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్



నవ తెలంగాణ-కందనూలు

రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగు చున్నది విద్యాశాఖ టీఎస్‌పీఎస్సీ సంయుక్తంగా నిర్వహిస్తున్న గ్రూపు-1, గ్రూప్-2, ఉపాధ్యాయుల నియామకం కోసం వేసిన డీఎస్సీ నిర్వహణ పరీక్షలు వాయిదా వేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల బీసీ కార్యాలయంలో బీసీ సంఘం ముఖ్య కార్యకర్తలు, నిరుద్యోగ జేఏసీ నాయ కులతో సమావేశమై తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి వారి భవిష్యత్తును తూట్లు పొడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత డీఎస్సీ అభ్యర్థులను రెండు నెలలు వాయిదా వేసి వారికి 45 రోజుల నుండి 60రోజుల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి వారికి అండగా నిలవాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ మల్లేష్ గౌడ్, కొత్ర శ్రీనివాసులు, గంగోజీ, దాసరి నిరంజన్ యాదవ్, నిరుద్యోగ జేఏసీ నాయకులు కె.రామకృష్ణ గౌడ్, జి.శ్రీకాంత్, నరేందర్ పాల్గొన్నారు.

జాతీయ మత్స్యకార దినోత్సవం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని మండల మత్స్యకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మత్సకారుల హక్కులు, మత్స్యకారులకు ఎదుర్కొంటున్న సమస్యలైనా మసే వృత్తి గురించి, ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవ్వడం గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు చంది వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే మండలం మత్స్యకా ర సంఘ అధ్యక్షులు తుమ్మల ఆలోజీ, మస్కూరి బంగారయ్య, చొప్పరి బాల స్వామి, మిద్దె యాదయ్య, శ్రీకాంత్, యువజన సంఘం నాయకులు కంపిల్ల కేశవులు, జాజాల ఆంజనేయులు, నరసింహ, గూడ కాశన్న పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు అమలు చేయాలి

- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల నరసింహ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని లక్షణాచారి భవన్‌లో బుధవారం సీపీఐ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర వర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సీపీఐ జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జి, కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ.నరసింహ, ఈర్ల చంద్రమౌళి, పి.విజ యుడు, తుమ్మల శివుడు, పి.కృష్ణ, జి.మారేడు శివశంకర్, లక్ష్మీపతి, కుతుబుద్దీన్, వి.రవీందర్, ఎండి.ఖాజా, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.వెంకట మ్మ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ అంకం అంకమోని కుంట గ్రామంలో ఓర్సు నరసింహ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ జయప్రకాష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ నీటిని అందించడం అభినందనీయమన్నారు. యువత ఉపాధి అవకాశాలను గుర్తిస్తూ వారికి తోచిన రంగాలలో ఆర్థికంగా స్థిరపడేటట్లుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించవద్దు

- తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-కందనూలు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించొద్దని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నినావత్ రామ్‌బాబు నాయక్, శంకర్‌లతో కలిసి జిల్లాలో ఆయన పర్యటించారు. ముందుగా ఆయన కొల్లాపూర్ మండలం మొలిచింతలపల్లి ఆదివాసి గూడెంలో చెంచు మహిళా ఈశ్వరమ్మను పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, పోలీస్ ఇతర శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో నెలలో ఒక రోజు సివిల్ రైట్స్ డేను విధిగా నిర్వహించాలన్నారు. ఏదైనా ఘటన వెలుగు చూసిన వెంటనే బాధితులకు ఆర్థికసాయం అందించాలని, కేసు నమోదుతో పాటు చార్జిషీట్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం, పరిహారం పంపిణీలో ఆలస్యమైతే బాధితులకు చట్టంపై విశ్వసనీయత తగ్గే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికై ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, అధికారులందరూ కిందిస్థాయి నుండి వచ్చిన వారిని, ఆ విధంగానే అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. వివిధ సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీల సంఘాల నాయకులు జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల కుల నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎత్తిపోతలపై ఎమ్మెల్యే కసిరెడ్డి ఫోకస్

- సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే విన్నపం





నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. అదే కాకుండా ఇరిగేషన్ శాఖ అధికారులతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి ఎక్కడెక్కడ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. నిధులు ఎన్ని అవసరమవుతాయనే అంశాల మీద అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం మహబూబ్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ ప్రాజెక్టు నిర్మాణంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2025 డిసెంబర్ 30 నాటికి ఈ పథకాన్ని పూర్తి చేయాలని కోరారు. 2025 డిసెంబర్ చివరి నాటికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం యొక్క పురోగతిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి నివేదిక అందజేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు మంజూరు చేస్తామన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గత నెల రోజులుగా ఫీల్డ్ విజిట్ చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ మధ్యకాలంలో ఆయన సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ పనులకు సంబంధించి వివరాలను ప్రభుత్వానికి సమర్పించడంతో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన సీఎం ఎత్తిపోతల వివరాలను ప్రభుత్వానికి సమర్పించడంతో కల్వకుర్తి ప్రాంతానికిచెందిన సీఎం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడానికి నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 40ఏండ్లుగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. మాజీ సీఎం ఎన్టీ రామారావు ఈ పథకా నికి రూపకల్పన చేయగా చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి వీళు సీఎంగా ఉన్న సమయంలో కొంత పురోగతి సాధించాయి. ఈ పథకం పూర్తి స్థాయిలో నిర్మాణం కొనసాగితే ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాలకు సాగునీరు అంది అవకాశముంది.

పొంచి ఉన్న ప్రమాదం

- కేబుల్ కోసం గోతులు తీసీ పూడ్చని జియో కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు
- ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులెవరని ప్రశ్నిస్తున్న వాహనదారులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

జియో కేబుల్ వైర్ల కోసం తీసిన గుంతలు ప్రమాదకరంగా మారాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట పట్టణం నుండి ఉప్పునుంతల మండలంలోని తాడూర్ గ్రామ సమీపం వరకు రాయిచేడు బీటీ రోడ్డు వెంబడి 100 మీటర్లకో మూడడుగుల లోతు గోతులు పదుల సంఖ్యలో తవ్వి గుంతలు పూడ్చకుండా వదిలేశారు. పని ప్రదేశాలలో ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా వదిలేయటంతో రాత్రివేళ గోతులు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.జియో కేబుల్ పేరిట జేసీబీ సహాయంతో



తీస్తున్న తవ్వకాలలో బీటీ రోడ్డు పక్కల ఉన్న పెద్ద చెట్లను ధ్వంసం చేసి పనులు కొనసాగిస్తుండడంతో పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పని ప్రదేశాలను సందర్శించి జేసీబీ ఓనర్, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోగా మాకు ఎలాంటి సమాచారం లేదు. మాకు తెలవదంటూ సమాధానమిచ్చారు. రహదారి పొడువునా నెలలకొద్దీ పనులు కొనసాగుతున్నా అధికారులు మాకు తెలిలవదనడం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన పెద్ద చెట్లు తొలగించి గోతులు తీసి నిర్లక్ష్యంగా వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com



విద్యార్థులు ఇష్టపడి చదవాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు ఇష్టపడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రా లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, బోధన, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై తనిఖీ చేశారు. 9వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యా యురాలుగా మారి విద్యార్థులకు బోర్డుపై రాసి విద్యా బోధన చేశారు. అనం తరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సీ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగారు. గత సంవత్సరం ఎస్ఎస్సీ ఫలితాలు ఎంత వచ్చాయని అడగగా 84 శాతం ఉత్తీర్ణులయ్యారని హెడ్మాస్టర్ కలెక్టర్‌కు తెలిపారు. ఈసారి జరిగే ఎస్ఎస్సి పరీక్షల్లో కష్టపడి పనిచేసి 100 శాతం మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లి పదవ తరగతి విద్యార్థులకు అవసరమైతే అదనపు క్లాసులు నిర్వహించి బోధిం చాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసి విద్యా ర్థులతో మమేకమయ్యారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ప్రశ్నలు అడిగారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అంగన్వాడీ టీచర్ల ద్వారా శిక్షణ ఎలా పొందాలని అడిగారు. విద్యార్థులను గుడ్లు తిన్నారా అని అడిగారు. దానికి విద్యార్థులు ప్రతిరోజు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం వంటగదిని పరిశీలించి పరిసరాలు గార్డెనింగ్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. శ్యామ్ అండ్ మామ్ విద్యార్థులను ప్రత్యేక దృష్టి సారించి బరువు తక్కువ ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ స్వయంగా సాల్టర్ స్కేల్ ద్వారా పిల్లల బరువు, మరియు ఎత్తు పరిశీలించరు.పంచాయతీ సెక్రటరీ ని ప్లాంటేషన్ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈవో ఘని, యస్.ఓ శ్రీనివాస్, హెడ్మాస్టర్, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం తనిఖీ..

వారంలోపు ధరణి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆర్.డీ.ఓ.ను ఆదేశించారు. బుధవారం నారాయణపేట ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి ద్వారా స్క్రోటేనింగ్ ప్రాసెసింగ్ ఎలా నిర్వహిస్తున్నారని తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎన్ని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలోనే ఎక్కువ పెయింటింగ్స్ లో ఉన్నాయని వారంలోపు ధరణికి సంబంధించిన ఏ ఒక్క ఫైల్ కూడా పెండింగ్లో ఉండకుండా పరిష్కరించాలని ఆర్డీవోను స్పీడ్అప్ చేయాలనీ ఆదేశించారు. అనంతరం ఆర్.డి.వో కార్యాలయ పరిసరాలు పరిశీలించారు. రికార్డు రూమ్, ఎ.వో రూమ్, అన్ని గదులు పరిశీలించినరు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, తాసిల్దార్ రాణా ప్రతాప్, ఏవో కార్యాలయ సిబ్బంది, ధరణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని స్థానిక గర్ల్స్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినులకు మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సర్వేలో భాగంగా గర్ల్స్ జెడ్పీహెచ్ఎస్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్లో విద్యార్థినులకు మౌలిక వసతులు, టాయిలెట్ రూమ్స్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశా లలో 275 మంది విద్యార్థులు మరికల్ మండలం వివిధ గ్రామాల నుంచి ఈ పాఠశాలలో చదువుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపో వడంతో విద్యార్థులు టిఫిన్ బాక్సులు తీసుకొని వచ్చి తింటున్నామని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు అడిగితే గత పది నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అప్పులు తెచ్చి భోజనం పెడుతున్నామని అన్నారు. మాకు బిల్లులో రాకపోవడంతో మెనూ ప్రకారం భోజనం పెట్టలేమని ఆవేదన వ్యక్తం చేశారు . .తక్షణమే తమ బిల్లులు విడుదల చేస్తే విద్యార్థుకు మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వాకిటి వెంకటేష్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల..
సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రగతిశీల భవన , ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఏఎల్ఓ లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ క్లైమ్స్ సమస్యలు పరిష్కరించాలని ఆన్లైన్ సర్వర్ సమస్యను సరిచేయాలని కోరుతూ నారాయణపేట ఏఎల్ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు బీ.నరసింహ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీటసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డెలివరీ, డెత్, మ్యారేజ్ గిఫ్ట్, కొరకు దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణం కార్మికులకు డబ్బులు సంక్షేమ పథకం ద్వారా వచ్చే డబ్బుల కోసం దరఖాస్తు చేసుకొని మూడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు డబ్బులు మంజూరు చేయకుండా కార్మికులను చెప్పులు అరిగేలా లేబర్ ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు గుర్తింపు కార్డులు పొంది ఉండి డెలివరీ, మ్యారేజ్, డెత్ అప్లికేషన్ చేసుకొని ఉన్న అనేక కారణాల చేత పెండింగ్లో ఉంచి సంవత్సరం రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత డీసీఎల్ కార్మికులను పిలుసుకొని ఎంక్వయిరీ పేరుతో ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. మీరు భవన నిర్మాణ కార్మికులు కాదు, వ్యవసాయ కూలీలని దరఖాస్తులను పెండింగులో పెడుతున్నారు. దరఖాస్తు చేసుకున్నప్పుడు ఎంక్వయిరీ చేసి ఏఎల్ఓ దరఖాస్తు తీసుకొని రిసీవ్డ్ అప్లికేషన్ పైకి పంపుతామని చెప్పి సంవత్సరం గడిచిన తర్వాత డిసిఎల్ మళ్లీ ఎంక్వయిరీ చేయడం సరైనది కాదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికునికి డబ్బులు వెంటనే మంజూరు చేయాలని ఆన్లైన్ సర్వీస్ సమస్యను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న డెత్ క్లైయిమ్స్ కు డబ్బులు వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి రాము, తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, జిల్లా నాయకులు కనుక రాయుడు, నరసింహ, నారాయణ, తిమ్మన్న, బాలు, మాణిక్యప్ప, ప్రేమ్ రాజు, రాజు, నరసింహులు, హనుమంతు, కనకప్ప, డి నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.



బీసీ బాలికల, బాలుర కళాశాల వసతి గృహాల తనిఖీ

నవ తెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని బీసీ బాలికలు , బాలుర కళాశాల వసతి గృహాలను బుధవారం జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతీ గృహ పరిసరాల పరిశు భ్రతను పరిశీలించి విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్కులు, రికార్డ్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సరిగ్గా సద్వినియోగం చేసుకొని కాలాన్ని వృథా చేయకుండా మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మసూద్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్వాడీలు కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు బలపరిచారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనేక మంది పేద ప్రజలకు సేవ చేస్తున్నారని, సేవ చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వారిచే వెట్టి చేయించుకుంటున్నారని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు టీచర్లు , ఆయాలు గత 30 - 40 సంవత్సరాలుగా సేవ చేస్తున్నటువంటి వారిని వయసు పైబడిన వారందరినీ తొలగించే పని ప్రభుత్వం చేస్తుందని, గత ప్రభుత్వం పోరాట ఫలితంగా టీచర్లకు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందని, కానీ ఈ ప్రభుత్వం ఈ నెల మొదటి నుంచి అందర్నీ తీసేస్తూ ఇంటికి పంపుతున్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు లక్షలు టీచర్లకు, ఆయలకు లక్ష రూపాయలు తదితర అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారికి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. లేకపోతే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తా మని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో తాహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధా, నాగజ్యోతి, వసంత భాయి, అమరావతి, అమృత, వెంకటమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - డెస్క్

కార్మికుల కోరికల దినం సందర్భంగా ఆధ్వర్యంలో మద్దూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీ. అశోక్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు వివో ఏలు గ్రామంలో పేదలకు సేవలు చేస్తూ చా లీ చాలని జీతంతో బతుకును వెల్లదీస్తున్నారని అన్నారు. కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, అంగన్వాడీ టీచర్లు హెల్ప ర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు ఆయకు లక్ష రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధం గా రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అందజేశారు. కార్యక్ర మంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ అంజమ్మ కళావతి సులోచన వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షులు డీ శ్రీనివాసులు నరహరి కనకప్ప బుగ్గప్ప పాల్గొన్నారు .

నవ తెలంగాణ - ఊట్కూర్

కేంద్రప్రభుత్వం ఎస్ హెచ్ ఎం స్కీమ్‌ను రక్షించాలని ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్ , ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జులై 10న దేశవ్యాప్తంగా జరిగే కోర్కెల దినం నిరాశనలో ఆశలందరూ పాల్గొంటారని పేర్కొంటూ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూని యన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ , తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎస్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని, ప్రైవేటీకరణ చేయకూడదని డిమాండ్ చేశారు. ఆశలకు నష్టం కలిగించే పరీక్షను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. 45వ ఎల్ఐసీ సిఫారసులు అమలు చేయాలని, ప్రతి నెల రూ. 10,000 పింఛన్ సౌకర్యం కల్పించాలని , దేశవ్యాప్తంగా ఆశా వర్కర్స్ కు స్కీమ్ వర్క లందరికీ పే కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మనీ టై జేషన్ పైప్ లైన్‌ను రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో 15 రోజుల అసెంబ్లీ సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నారాయణ, ఆశా వర్కర్లు సంధ్యారాణి, మణెమ్మ , బాలమణి , పద్మ తుపాకు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో..

కేంద్ర ప్రభుత్వం ఎస్ హెచ్ ఎం స్కీమ్ ను రక్షించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్ , ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బుధవారం దేశవ్యాప్తంగా జరిగే కోర్కెల దినం నిరసన కార్యక్రమంలో మండల కేంద్రమైన ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎస్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని ప్రైవేట్ కారణ చేయకూడదని డిమాండ్ చేశారు. ఆశాలకు నష్టం కలిగించే పరీక్షను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, కేంద్రం నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. 45వ ఎల్ఐసీ సిఫారసులు అమలు చేయాలని, ఆశలను కార్మికులుగా గుర్తించి కనిస వేతనం రూ.26,000 ఇవ్వాలని , పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 10,000 పింఛన్ సౌకర్యం కల్పించాలని, దేశవ్యాప్తంగా ఆశా వర్కర్స్ కు స్కీమ్ వర్క లందరికీ పే కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు . ప్రభుత్వ రంగ సంస్థల ప్రవీకరణను ఆపాలని నేషనల్ మనీ టై జేషన్ పైప్ లైన్ ను రద్దు చేయాలన్నారు.


ఊట్కూర్‌లో..

రాష్ట్రంలో 15 రోజుల అసెంబ్లీ సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు తదితర సమస్యల పరిష్కారం పై మాట్లాడారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నారాయణ ఆశ వర్కర్లు సంధ్యారాణి మణెమ్మ బాలమణి పద్మ తుపాకు తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ - మక్తల్

నారాయణపేట జిల్లా సీఐటీయూ యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ డిమాండ్. స్వాతంత్రం పూర్వం నుండే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరించి కార్మికులను కట్టు బానిస సత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మక్తల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా ,అంగన్వాడీలా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. ఆశాలకు నిర్వహి ంచబోయే ఎగ్జామ్‌ను వెంటనే రద్దు చేయాలని , కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని , అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలకు పెంచాలని, అంగన్వాడీ , ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర స్కీములను రక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకార్యాలు కల్పించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మక్తల్ నాయబ్ తసిల్దార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మక్తల్ మండల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల డి విజయలక్ష్మి రాధిక నాయకులు గోవిందమ్మ, యశోద, సుజాత, లక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు పంచలింగాల లక్ష్మి, యశోద, సురేఖ, వాణిశ్రీ, రామేశ్వరి, మణెమ్మ, గోవిందమ్మ శ్రీలత, ఎస్ భాగ్యలక్ష్మి, మంజుల, టి చంద్రకళ సుభాషిని, వెంకటమ్మరాధిక యూనియన్ నాయకులు అనురాధ ల లిత, అంబిక, శ్రీలత కే చంద్రకళ ఉమాదేవి, రాజేశ్వరి, యా దమ్మ,ముంతాజ్ బేగం,అమీనాబేగం , మంజుల పాల్గొన్నారు

నవతెలంగాణ - మాగనూర్

కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ సీనియర్ నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ డే సందర్భంగా మాగనూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి ంచి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం పూర్వం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరించి కార్మికులను కట్టు బానిస సత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఆశాలకు నిర్వహించబోయే ఎగ్జామును వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలకు పెంచాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు, తదితర స్కీములను రక్షించాలని, వాటికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ వారికి ఇవ్వొద్దని సింగరేణికే కేటాయిం చాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబ ద్ధమైన సౌకార్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక మంలో సీఐటీయూ నాయకులు సూర్య ప్రకాష్, అంగన్వాడీ యూనియన్ మండల నాయకురాలు శివకుమారి, శోభా, నీలమ్మ, ప్రసన్న, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గౌరమ్మ, శాంతమ్మ, సత్తెమ్మ, పారిజాత, అనంతమ్మ, మధ్యాహ్న భోజన వర్కర్లు లక్ష్మీ దేవమ్మ, మైమూదా, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో..



మక్తల్‌లో..



నారాయణపేటలో..

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి

మక్తల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకకాల రుణమాఫీ పథకంలో ఎలాంటి షరతులు విధించకుండా రెండు లక్షల లోపు రుణమాఫీని చెయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి డిమాండ్ చేశారు. బుధ వారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపీకేఎస్) మక్తల్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు ఆనందు అధ్యక్షత వహించగా అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాద గిరి, జిల్లా అధ్యక్షులు భగవంతు, జిల్లా ఉపాధ్యక్షులు వెంక ట్రెడ్డిలు హాజరయ్యి ప్రసంగించారు.తెలంగాణ రైతాం గానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీ లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ , రైతుబంధు, వరి పంటకు బోనస్గా 500 రూపాయలు, పంటల బీమా తదితరాలను అమలు చేయాలని కోరారు.జులై 22 నుండి 29 తారీకు రైతాంగ సమస్యల మీద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రైతుసంఘ కమిటీలు వేయాలని కోరారు.రైతు రుణమాఫీ ఏ షరతులు లేకుండా మాఫీ చేయాలి



రెండవది రైతుభరోసా ఎన్ని ఎకరాలు ఉన్నా పది ఎకరాల వరకు ఇవ్వాలి ఉదాహరణకు ఇరవై ఎక రాలు ఉన్న రైతుకు కూడా 10 ఎకరాల వరకు వే యాలి మూడవది కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి నాలుగవది రైతులకు అన్ని రకాల వడ్లకు 500 బోనాస్ ఇవ్వాలి ఐదవది రేషన్ కార్డులు విడుదల చేయాలి ఆరవది రైతులకు సబ్సిడీ కింద యంత్రాలు ఇవ్వాలని, ఏడవది ఎరువులు ఉచితంగా ఇవ్వాలని, ఎనిమిదవది ధరణి సమస్యలు భూ సమ స్యలు పెండింగ్ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనందు , కార్యదర్శి పంచదేవ్ పాడు రాజు , పంచదేవ్ పాడ్ ఆంజ నేయులు, వెంకట్రెడ్డి, లక్ష్మన్న , రాజు మైముదు , అంజి, లోకేష్ గోపాల్ అందరూ కలిసి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం

మరికల్ : మత్స్య కార సంఘం ఆధ్వర్యంలో మరికల్ పట్టణ కేంద్రంలో స్థానిక గజలమ్మ దేవాలయ ప్రాంగణంలో బుధవారం మత్స్యకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ, డైరెక్టర్ శృతి శేఖర్, కేక్ కట్ చేసి మత్స్యకార కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ మత్స్య కార సంఘం నాయకులు, కాటే కొండ ఆంజనేయులు, పుల కొండయ్య, మడ్డి రాజు, కురుమన్న, అదిగోని శేఖర్ మత్స్య సహకార సంఘం మరికల్ పట్టణ సీనియర్ నాయకులు పెంట మీది నర్సింలు, సురటి శ్రీనివాసులు, జంగిడి రాజు, పోలేముని రామకృష్ణ, జంగిడి మొగులప్ప, జంగిడి చంద్రశేఖర్, జంగిడి రవి, జంగిడి.ఆంజనేయులు, పోలేమోని రమేష్, ,పొలెమోని రాజశేఖర్, అంజప్ప సురటి వెంకటేష్, కే సాయి, పీ. అమరేందర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మఖ్తల్ : జాతీయ మత్స్యకార దినోత్సవ పురష్కరించుకొని పట్టణంలోని బుధవారం మత్స్యకార పారిశ్రామిక భవనంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముదిరాజ్ లు హాజరై, కేక్ కట్ మిఠా యిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు.

అనంతరం పలువురు నాయ కులు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం మరిన్ని మెరుగైన పథకాలు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో నేతలు కావలి శ్రీహరి,డాక్టర్ శ్రీరామ్,చందాపూర్ శేఖర్,తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్,కావలి ఆంజనేయులు, కట్టా వెంకటేష్,కర్ని గోపి, మామిళ్ల బుగ్గప్ప,వాకిటి శ్యామ్,లొడ్డ అంజి, వల్లంపల్లి మధు,గురు, ప్రవీణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ - నారాయణపేట

మెరుగైన రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని జులై 6వ తేదీ నుండి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడిల రిలే దీక్షలు కొనసాగుచున్నవి. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ దగ్గర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్ , పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ము దిగి వచ్చేదాకా అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో 5వ రోజు దీక్షలో పాల్గొన్న అంగన్వాడి లు పద్మమ్మ, దొడ్ల పద్మమ్మ, నర్సింగమ్మ, మౌలానబీ, తిమ్మమ్మ, సాకలిబాలమ్మ తిప్పమ్మ, లక్ష్మమ్మ, నర్సింగమ్మ తడితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న..
బియ్యం పట్టివేత , కేసు నమోదు

నవ తెలంగాణ - ఊట్కూర్



ఆటోలో అక్రమంగా బియ్యం తరలిస్తుండగా పోలీసులకు పట్టుకున్న సంఘటన మండల కేంద్రమైన ఉట్కూర్ లో చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం విధంగా ఉన్నాయి.. అనుమతులు లేకుండా అక్రమంగా బియ్యం ను మూడు చక్రాల ఆటోలో దాదాపు 9 ప్లాస్టిక్ సంచుల లో మూఠి కట్టి తరలిస్తున్న విషయాన్ని పోలీసులు తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లి మూడు చక్రాల ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి బియ్యం వ్యాపారి వెంకటేష్ ఆటో యజమాని విక్రమ్ శివకుమార్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు

మరికల్ పోలీసుల దాడుల్లో ..
9.9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని హరిజనవాడలో ఎరుకలి మొగులయ్యతండ్రి చిన్న అంజయ్య చుట్టుపక్కల గ్రామస్తుల నుంచి పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి ఎక్కువ ధరకు అమ్మేందుకు తన ఇంట్లో నిల్వ ఉంచినందున నమ్మదగిన సమాచారం మేరకు.. మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 9.9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. డీటీ కాళప్ప, పంచనామ అనంతరం ఎరుకలి మొగులయ్య పై కేసు నమోదు చేయడం జరిగిందని మరికల్ ఎస్ఐ మురళి తెలిపారు. అనంతరం ఎస్ఐ ,డీటీ మాట్లాడుతూ పీడీఎస్ రైస్ అమ్మిన, కొన్న వారి పై చట్టపరం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

గ్రూప్-1 అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ -1 పోస్టుల భర్తీ కొరకు ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన విద్యార్థులకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ యందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె. రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయినా బీ. సీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు వెబ్సైట్ www.tgbcstudycircle.cgg.gov.in ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలని తెలిపారు. కోచింగ్ తరగతులు ఈ నెల 22 నుంచి ప్రారంభమై మూడు నెలల పాటు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రతినెల రూ.5000/- స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నాణ్యమైన పుస్తకాలు, బోధన సౌకర్యం ఉపయోగించుకుని బి.సి స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్-1 ఆఫీసర్స్ కావాలని కోరుతున్నట్లు డైరెక్టర్ రాములు తెలి పారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 08546-293022 సంప్రదించాలని కోరారు.

15న పెన్షనర్ల జేఏసీ కలెక్టరేట్ల ముట్టడి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజాకంటక పాలన సాగించి ప్రజా ఆగ్రహానికి గురైన గత ప్రభుత్వాలు అమలుచేసిన నిర్లక్ష్య , సాచివేత విధానాలే అమలు చేయడాన్ని సహించని తెలంగాణా రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ దశలవారీ ఆందోళనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు విడతల డీ.ఏ తో పాటు నూతన పీ.ఆర్సీ. , ఐర్ పెంపు , స్పెషల్ టీచర్ కాలానికి ఇంక్రిమెంటు , క్యాష్ లెస్ వైద్య చికిత్స , తదితర ప్రధాన డిమాండ్లు సాధించుకోవడానికి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ..మొదటి విడత ఆందోళనా కార్యక్రమంలో భాగంగా జూలై 15 న జిల్లా కలెక్టర్ ల ద్వారా మెమోరాండం సమర్పించడానికి అత్యధిక సంఖ్యలో పెన్షనర్లందరూ కదలి రావాలని గద్వాల జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు ఎండీ అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్,రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు ఎండీ ఇక్బాల్ పాషా ఒక ప్రకటనలో కోరారు.

నిరుద్యోగులతో చెలగాటమాడటం తగదు

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడడం తగదని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండే నిరుద్యోగులను కించపరిచి మాట్లాడడం సరికాదన్నారు. బుధవారం మానవపాడు మండల పరిధిలోని చందూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. గత కొన్ని రోజుల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని నిరుద్యోగులు ధర్నాలు, ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ కూర్చుండి పోయిందన్నారు. క్రితంలో ప్రక టించిన తేదీలలో డీఎస్సీ పరీక్షలు జరుపుతామంటూ ప్రతిసారి ముఖ్యమంత్రి అనడంతో నిరుద్యోగులను పరోక్షంగా రెచ్చగొట్టినట్లు చేస్తున్నారని విమర్శి ంచారు. గత రెండు రోజుల నుండి ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే పోలీసులను పెట్టి ఉద్యమాలను అనుకుదొక్కడానికి కుట్ర చేస్తుందన్నారు. ఈ ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలలో నిరుద్యోగులకు హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగుల డిమాండ్‌ను పట్టించుకోని ప్రభుత్వం.. నిరుద్యోగులను అవహేళన చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పలేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా నిరుద్యోగుల డిమాండ్‌లకు అనుగుణంగా డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలని అన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, అంబేద్కర్ యూత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన మాజీ ఎంపీటీసీ



మల్దకల్ : మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న తోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న, యాకోబు, తిమ్మరాజు, వడ్డెం బాయి నర్సింహులు, మల్దకల్, కొండి దేవరాజు, సామేలు, వై. తిమ్మప్ప,రాజేష్,ఆర్.బాబు,బోరింగ్ వెంకటేష్, శేఖర్, రమేష్, ఆంజనేయులు, సేద్రేక్ ఆనంద్, తిమ్మప్ప, పురుషోత్తం పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అల్యూమ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్టు మండల అధ్యక్షుడుగా రామిరెడ్డి , ఉపాధ్యక్షుడుగా బీమేష్ , కార్యదర్శిగా విజేంద్ర. సహాయ కార్యదర్శిగా విశాల్ , కోశాధికారిగా సవిత , కమిటీ నాయకులుగా స్వాతి, నవీన్, రాకేష్, విశాల్, నరేష్, వెంకటేష్, జస్వంత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీర్మానాలు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి విద్యార్థులకు సౌకర్యంగా బస్సులు వెంటనే నడపాలని గట్టు మండల కేంద్రాన్ని ఏజెన్సీ ప్రాంతంగా ప్రకటించాలని గట్టు మండల కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్ ఆర్ ఏ ప్రకటించాలని మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ విద్యార్థులు పాల్గొన్నారు



డయాలసిస్ మిషన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం డయాలసిస్ సెంటర్‌లో నూతనంగా రెండు డయాలసిస్ మిషన్లను ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళీ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణు గోపాల్, జమ్మిచేడు సతీష్ , రైజ్వాన్, రామయ్య, సాయి శ్యామ్ రెడ్డి, కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, గంట రమేష్ ,పుట్ట విజయ్, నల్లారెడ్డి, విరేష్, దేవన్న, మన్యం,రామాంజనేయులు, మొయినుద్దీన్, ఎంకే ప్రవీణ్, దౌలన్న నాయకులు కార్యకర్తలు, హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ క్రాంతి, డాక్టర్లు, డయాలసిస్ సూపర్వైజర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను శ్రమదోపిడీకి గురిచేయడం దేశభక్తా..?

- కార్మికుల కోర్కెల దినంలో సీఐటీయూ నాయకులు
- సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌లకు వినతి



జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సహజ వనరులను సామ్రాజ్యవాదులకు అప్పగించి.. దేశంలో కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురి చేయడమే దేశభక్తా అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న సహజ వనరులను మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని, దేశభక్తి గురించి నీతులు చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ముందు కార్మిక వర్గానికి న్యాయం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ రైల్వేలు బొగ్గు గనులు పోర్టులు అడవులను భూములను ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ నేషనల్ మానిటైజేషన్ రద్దు చేయాలని ,బొగ్గు బ్లాక్లని వేలం వేయడానికి నిలిపివేసి కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాన్ని అందించి , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పరీక్ష రద్దు చేయాలని, అంగన్వాడీ*, ఆశా, మధ్యాహ్నం భోజనం, ఐకేపీ వీవోఏ వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ స్కీంలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ ఐదు ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామ పంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనాలు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సంక్షోభంలో ఉన్న పవర్‌లోన్ చేనేత పరిశ్రమలను ఆదుకొని కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైయర్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భావన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్త్‌కార్డ్‌లను వెంటనే రెన్యూవల్ చేయాలని, కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలని , హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి హిట్ అండ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు . అస్మిత్రాలను కార్మికులగా గుర్తించి పనికి తగ్గ పారితోషకం ఇవ్వాలని వారందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఐటీ అధిపతులు ఫార్మా యాజమాన్యాలతో సమావేశాలు జరిపిందని,కార్మిక వర్గ సంఘాలతో మాత్రం చర్చలు జరపడం లేదని విమర్శించారు. తక్షణమే కార్మిక సంఘాల ఆహ్వానించి కార్మిక వర్గ సమస్యలపై చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మమ్మ సునీత మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘటన పట్టణ అధ్యక్షుడు రాజేష్ , హమాలీ సంగం అధ్యక్షుడు రంగన్న , వీవోఏల సంఘం గద్వాల అధ్యక్షుడు తిమ్మప్ప, సివిల్ సప్లై యూనియన్ నాయకులు శివ , అన్వేష్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కి వినతి..

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఐకేపీ డ్యామ్ అంజి ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల కార్మికుల వేతనాలు డిమాండ్లు నెరవేర్చాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని, గత పది ఏళ్లుగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ఊగిస లాడుతుందని, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తామని విస్మరించిందన్నారు. బొగ్గు బ్లాక్ ల వేలానికి పూనుకున్నదని అన్నారు. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యజమానులకు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని గతంలో పార్లమెంటులో ఆమోదించుకున్న నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని , కనీస వేతనం రూ.26000లు నిర్ణయించాలని, స్కీము వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వారిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గెలిచిన ఎంపీల పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే బిజెపి ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ శక్తులను లాభాలు విడిచి పెట్టేందుకు రంగంలోకి దిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఉద్యోగ కార్మికుల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీవీఓఏల ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి, శ్రీనువాసులు, తిమ్మప్ప, సత్తన్న, ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు మాధవి, జ్యోతి, హమాలీ సంఘం అధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి ఏసన్న,ప్రవీణ్ పాల్గొన్నారు.



ధరూర్‌లో..

కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి..

నవతెలంగాణ - అయిజ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకుడు హనుమంత్ రెడ్డి అధ్యక్షతన అయిజ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జ్యోతి కి వినతి పత్రం సమర్పించారు. జూలై 10న కార్మికుల కోరికల దినోత్సవ సందర్భంగా సీఐటీయూ పిలుపుమేరకు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపి మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పిస్తూ, మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని ఆమెతో అన్నారు. అనంతరం సీఐటీయూ నాయకులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాధించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలు వేగవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ విధానాలని అనుసరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తెలంగాణలో కూడా అమలు చేస్తామని పత్రికకు లీకలు ఇస్తున్నదని, ఇది కార్మిక వర్గానికి ప్రమాదకరమని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశాలకు, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. 73వ షెడ్యూల్ పరిశ్రమల జీవో అనుసరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు హేమలత, ఆర్ సులోచన, సంతోషమ్మ, ఓబులమ్మ, సుజాత, లక్ష్మి, అరుణ, పార్వతి, మండల కేంద్రంలోని అందరూ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఉండవల్లి

అంగన్వాడీలు, ఆశాలు, పారిశుధ్య కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఔట్సోర్సు ఉద్యోగస్తులందరూ ర్యాలీగా బయలుదేరి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వెంకట్రావుకు అంద జేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం మూలంగా ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఔట్ సోర్సింగ్ విధానానికి రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆయాలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యల పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ - అలంపూర్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమెలమ్మ మాట్లాడుతూ వచ్చే బడ్జెట్లో ఐసీడీఎస్ కు బడ్జెట్ ను పెంచాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారంను అందివ్వాలని, అంగన్వాడీ కేంద్రంలో బాల సంరక్షణ, విద్య (ఇసీసీఇ) ప్లే స్కూల్ విధానాన్ని బలోపేతం చేయాలని, అంగన్వాడీ టీచర్లను మూడో తరగతి ఉద్యోగులుగా,వర్కర్లను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 45వ ఐఎల్ సి సిఫారసులను అమలు చేయాలని, కనీసం కనీస వేతనం నెలకి రూ. 26 వేలు, పెన్షన్ నెలకు రూ.10 వేలు, పీఎఫ్ ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ స్కీం స్కీం వర్కర్లందరికీ పే కమిషన్ ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ కు గ్రాడ్యుటీపై సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని, ప్రజాస్వామ్య ట్రేడ్ యూనియన్ హక్కులను గుర్తించాలని, ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరణ చేయరాదని, 4 లేబర్ కూడా రద్దు చేయాలని, రాష్ట్రంలో 24 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.



అలంపూర్‌లో..



ఉండవల్లిలో..



రుణమాఫీ వడ్డీతో సహా చెల్లించాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ - గట్టు

ఏడు నెలలు ఎగ్గొట్టిన రుణమాఫీకి వడ్డీతో సహా చెల్లించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బాసు హన్మంతు నాయుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు అన్నారు. గట్టు మండల కేంద్రంలో అంగడి బస్వరాజు. హన్మంతు రెడ్డి తదితరులతో కలిసి గట్టు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడు నెలల పాలనలో కొత్తగా 30వేల కోట్ల రుణాలు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్, రైతులకు మాత్రం ఖాళీ చేతులు చూపెడుతున్నదని దుయ్యబట్టారు. విచిత్రమైన హామీలు ఇచ్చి నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను వంచించిందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏ ల పై చూపుతున్న ప్రేమలో పావువంతు కూడా రైతాంగంపై సీఎం చూపెట్టడం లేదని అన్నారు. కరెంట్ కోతలతో పదేళ్ల కిందటి పాత దుర్దినాలను పల్లెల్లోని రైతులు మళ్ళీ ఎదుర్కొంటున్నారని అన్నారు. కిసాన్ కంట కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ సర్కార్, పంటలకు పట్టిన చీడలా మారిందని విమర్శించారు. తొలి సంతకమే రుణమాఫీ కోసం చేస్తానని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చి ఏడునెలలు దాటినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే రెండు లక్షల రుణమాఫీ హామీని ఏడు నెలల వడ్డీతో కలిపి కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరారు.రైతు బంధును హామీ మేరకు ఎకరాకు ఏడాదికి 15వేలు పెంచి వెంటనే రైతుల అకౌంట్లో జమచేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకూ రైతు బంధు పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.గద్వాల్ నియోజకవర్గంలోని రైతులతో పాటు రాష్ట్ర రైతు లోకం యావత్తూ హస్తం సర్కార్ చేస్తున్న మోసంపై రగిలిపోతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ పై రాష్ట్ర రాష్ట్ర రైతు పోరు నడిగడ్డ నుంచే షురూ అవుతున్నదని హెచ్చరించారు. ప్రభుత్వ గ్యారెంటీల అమలు కోసం పంట పొలాల్లో నుంచే పోరాట ప్రభంజనం పుడుతుందని, కాంగ్రెస్ సర్కార్ ముందుంది ముసళ్ళ పండుగ సామెతను అనుభవించడం ఖాయమన్నారు. నిన్నటి పాలమూరు పర్యటనలో సహితం ఉమ్మడి జిల్లా రైతాంగం కోసం నిర్దష్టమైన చర్యలు ప్రకటించకుండా, రొటీన్ రివ్యూ డ్రామా వేసి సీఎం వెళ్లిపోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో......బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు మ్నేష్, మంద మల్లిఖార్జున్, సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ అంగడి బస్వరాజు, టవర్ మగ్బుల్, బొప్పల శ్రీ నివాసులు,రామకృష్ణ ముదిరాజ్. రాజు నాయుడు, మ్నోహన్ గౌడ్, హన్మంతు రెడ్డి, టీఆర్ఎస్ వెంకటేష్, కంగారు తిమ్మప్ప, కిష్టప్ప, బాసు నాయుడు. తిమ్మప్ప గౌడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాకర్తలు అధైర్యపడొద్దు

- బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ కార్యాకర్తలు అధైర్యపడొద్దని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. బుధవారం మండలంలోని బోయలగుడ్డం, ఇందు వాసి గ్రామాలను సందర్శించి గ్రామ లలోని బీఆర్ఎస్ కార్యకర్త లతో అత్మీయ కలయిక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.అనంతరం బీఆర్ఎస్ నేతలు బోయలగుడ్డం తిమ్మప్ప స్వామి దేవాలయం లో పూజలు చేశారు. కార్యక్రమంలో శాట్స్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఆంజనేయ గౌడ్, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు హన్మంతు నాయుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సీనియర్ నాయకులు అంగడి బసవరాజు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య,సీనియర్ బీఆర్ఎస్ యువజన నాయకులు మ్నేష్ మంద మల్లిఖార్జున్ బీఆర్ఎస్ నేతలు రామకృష్ణ ముదిరాజ్, బొప్పల శ్రీనివాసులు.రాజు నాయుడు. నాగరాజు, కిష్టప్ప, సత్యం, వీరేష్, నూరు పాష, నల్లారెడ్డి, టవర్ మగ్బుల్,టీఆర్ఎస్ వెంకటేష్, కంగారు తిమ్మప్ప, మ్నోహన్ గౌడు. తిమ్మప్ప గౌడు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.